ప్రమాదం జరిగితే కానీ.. స్పందించరా...

నిర్లక్ష్యంలో ఆర్‌అండ్‌బీ శాఖ

కోవూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త : నిత్యం ఈ రహదారి గుండా ప్రతి రోజూ వందలాది వాహనాలు ప్రయాణిస్తునే ఉంటాయి. అయితే ఈ కాలువకు ఇరువైపులా ఉన్న గోడలు ఇటీవల భారీ వాహనాలు కోవూరు వైపు రావడంతో అవి పూర్తిగా ధ్వంసమయ్యాయి.ప్రస్తుతం ఈ కాలువకు సైడు గోడలు లేని కారణంగా ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. ఈ దుస్థితి ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో కాదు.. నియోజకవర్గానికి మండల కేంద్రం అయిన కోవూరులోని బజారు సెంటర్‌లో ఉన్న పీటర్‌సన్ కాలువ ప్రాంతంలో నెలకొంది. ఈ కాలువకు సైడు గోడలు లేని కారణంగా ఇప్పటికే ఇద్దరు ద్విచక్ర వాహన చోదకులు ఈ కాలువలో పడి ప్రమాదం జరగకుండా తప్పించుకున్నారు. కనీసం ఈ ప్రాంతంలో సంబంధిత ఆర్‌అండ్‌బీ శాఖ ప్రమాద సూచికలు కూడా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. ఈ కాలువలో ఎవరైనా పడి ఇబ్బందులు పడితే తప్ప సంబంధిత ఆర్‌అండ్‌బీ శాఖ స్పందించదా అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు స్పందించి ఈ కాలువకు సైడు గోడలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసిన మొగిలి కల్లయ్య

కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కావలికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య కలిసి గిరిజనుల సమస్యలపై మాట్లాడారు. టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు దారు నాయక్‌తో కలిసి రాష్ట్రంలోని గిరిజనుల సమస్యలపై చంద్రబాబుతో చర్చించారు. వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో గిరిజనులు పడుతున్న ఇబ్బందులు గురించి ముఖ్యమంత్రికి తెలియజేశారు. గిరిజనుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని మొగిలి కల్లయ్య తెలిపారు.

సియం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే దగుమాటి

కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త కావలి మండలం గౌరవరం గ్రామానికి చెందిన లబ్దిదారుడు షేక్ మస్తాన్‌బాషాకు మంగళవారం కావలి టిడిపి కార్యాలయంలో సియం రిలీఫ్ ఫండ్ చెక్కును కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అందజేశారు. అనారోగ్య పాలై ఆసుపత్రిలో ఖర్చులు పెట్టిన డబ్బులు ఎమ్మెల్యే దగుమాటి సహకారంతో సియం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం పట్ల బాషా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవరం టిడిపి నాయకులు చింతం బాబుల్‌రెడ్డి, సురే శ్రీనివాసులరెడ్డిలు పాల్గొన్నారు.

ఎడిసి గా బాధ్యతలు స్వీకరించిన వై.ఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 22,ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ గా వై.ఓ నందన్ మంగళవారము కార్పొరేషన్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను మర్యాద పూర్వకంగా కలిసినారు.తదుపరి కార్పొరేషన్ ఉద్యోగులతో పాటు వివిధ సచివాలయం కార్యదర్శిల సంఘాల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు.

కందుకూరు నియోజకవర్గంలో దేశీయ డీఏపీ కొరతపై ప్రశ్నించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త కందుకూరు నియోజకవర్గంలో దేశీయ తయారీ డీఏపీ కొరత తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ప్రకాశం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన ఒంగోలు జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు ప్రాంతంలో రైతులు ఎక్కువగా పొగాకు పంట సాగు చేస్తారని అందుకు దేశీయంగా తయారైన డీఏపీని రైతులు వాడతారని ప్రస్తుతం ఈ డీఏపీ డీలర్ల వద్ద నిల్వలు లేవని, విదేశీయ డీఏపీని ఎరువుల కంపెనీలు వ్యాపారస్తులకు సరఫరా చేస్తున్నాయని, వర్షాలు సమృద్ధిగా కురిసి వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని, రైతులకు ఉపయోగకరమైన దేశీయ డీఏపీని సప్లై చేసేలా చర్యలు తీసుకోవాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై చైర్మన్ వెంకాయమ్మ మాట్లాడుతూ త్వరితగతిన దేశీయ తయారీ ఎరువులను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

మాదకద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించిన సీఐ

కందుకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త మాదకద్రవ్యాలను వినియోగించడం చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ అటువంటి వాటికి దూరంగా ఉండాలని కందుకూరు సీఐ కే.వెంకటేశ్వరరావు తెలిపారు. కందుకూరు రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో కోవూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం గ్రామస్తులకు చట్టవ్యతిరేక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మాదకద్రవ్యాలు లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై కే.మహేంద్రనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, అక్టోబర్22ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం 18,947క్యూసెక్కుల వంతున వరదనీరు వచ్చి చేరుతోంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిల నీరు కాగా ప్రస్తుత జలాశయంలో 60.594 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 5, ఎన్ఎఫ్‌సికి 300, పెన్నాడెల్టాకు 50, కండలేరు వరద కాలువకు 10వేల క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 98.104 మీటర్ల మేర నీటి మట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

జిల్లా స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం

నెల్లూరు అర్బన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త కేంద్ర ప్రభుత్వం పేదల భద్రత కోసం అములచేస్తున్న ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, జీవన జ్యోతి భీమా పతకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు సామాజిక భద్రత కల్పించేందుకు అమలు చేస్తున్న ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా వంటి జన సురక్ష భీమా పథకాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వచ్చే సంవత్సరం జనవరి 15వ తేది వరకు ఈ అవగాహన సదస్సును ముమ్మరంగా నిర్వహించాలన్నారు. అన్ని బ్యాంకుల పరిధిలో ఖాతాదారులకు ఈ పథకాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు, వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బంది ఈ సమాచారాన్ని అందరికి తెలియజేసి సదస్సులకు వచ్చేలా చూడాలన్నారు. ఈ సదస్సుల్లో ఖాతాదారుల పేర్లను నమోదు చేసి అర్హులందరికీ ప్రధానమంత్రి భీమా పథకాల ప్రయోజనాన్ని అందించేందుకు బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మెప్మా పిడి, జిల్లా పంచాయితీ అధికారి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే ఈ సదస్సులకు వచ్చేవారిలో మత్స్యకారులను ఎంపిక చేసి వారికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకర్లు ముందుకురావాలని సూచించారు. లీడ్ డిస్ట్రిక్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్షభీమాకు సంవత్సరానికి రూ. 20లు చెల్లిస్తే 2 లక్షల ప్రమాద భీమా, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమాకు సంవత్సరానికి రూ. 436 చెల్లిస్తే 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపు ఎటువంటి మరణం సంభవించినా రూ. 2 లక్షలు కేంద్ర ప్రభుత్వం ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించనున్నట్లు వివరించారు. మరణం సంభవించినా రూ. 2 లక్షలు కేంద్ర ప్రభుత్వం ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించనున్నట్లు వివరించారు. బ్యాంకర్లందరూ కూడా సమిష్టిగా పనిచేసి ఈ పథకాలను సామాన్యులకు చేరువ చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారి శ్రీధర్ రెడ్డి, మెప్మా పిడి రవీంద్ర, మత్స్యశాఖ జెడి నాగేశ్వర రావు, వివిధ శాఖల బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎమ్మార్వోలతో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సబ్ కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రీసర్వే పేరిట ఒక రైతు పొలం ఇంకొకరికి ఆన్‌లైన్ చేయడం, పొలం కొలతల్లో మార్పులు వంటి సమస్యల ద్వారా రైతుల్లో గందరగోళం నెలకొందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమస్య పరిష్కారం దిశగా ఈనెల 23వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగా కందుకూరు నియోజకవర్గంలో నిర్వహించే గ్రామ సభలో అధికారులు అందరూ పాల్గొని సభల ద్వారా వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించి రైతులకు మేలు జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో కొన్ని మండలాల్లో ఇద్దరు రైతులు ఒకే సర్వే నెంబర్‌తో అసైన్‌మెంట్ భూమిని కలిగి ఉన్నచో రెవెన్యూ రికార్డులను సక్రమంగా పరిశీలించి నిజమైన భూ హక్కు దారులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

అన్ని మండలాల్లో అసైన్‌మెంట్ భూముల సంబంధించిన రిజిస్టర్లు ఈనెల చివరికల్లా మండల రెవెన్యూ కార్యాలయాల్లో రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని సబ్ కలెక్టర్‌ని ఎమ్మెల్యే కోరారు అన్ని మండలాల తహశీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిలాల్లలోని వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణ విషయమై సమీక్షా

నెల్లూరు అర్బన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల భూసేకరణ విషయంలో త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్‌లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణ విషయమై జాయింట్ కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఎన్‌హెచ్ఎఐ, రైల్వే, ఆర్ఓబీలు, ఆర్‌అండ్‌బి రోడ్లు, ఎపిఐఐసి, మెగా ఇండస్ట్రీయల్ హబ్ మొదలైన ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా అవార్డు చేసిన భూములకు సంబంధించి పొజిషన్ పూర్తయి, చెల్లింపులు జరగని వారి విషయంలో ఎన్ హెచ్ యాక్ట్‌లోని సెక్షన్ 3లోని నిబంధనల ప్రకారం వారికి నోటీసులు అందజేసి ఆయా మొత్తాలను సివిల్ కోర్టులో డిపాజిట్ చేయాలన్నారు. అదే విధంగా ఇతర ప్రాజెక్టుల విషయంలో ఎల్ఏ యాక్ట్ ప్రకారం సంబంధిత అథారిటీ ట్రిబ్యునల్‌లో డిపాజిట్ చేయాలన్నారు. జిల్లాలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కొన్ని చోట్ల మ్యుటేషన్స్ పెండింగ్‌లో ఉన్నట్లుగా గుర్తించామన్నారు. అవార్డు అయ్యాక, చెల్లింపులు చేసిన తర్వాత మ్యుటేషన్స్ కూడా పూర్తి చేసైనా ఆయా భూములను సంబంధిత ప్రాజెక్టు వారికి పూర్తి స్థాయిలో అందజేసినట్లు అవుతుందన్నారు. కావున వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు పూర్తి చేసి ఆయా ప్రాజెక్టుల పనులు పురోగతి సాధించేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారులు కృషి చేయాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకు రోజువారీ సమీక్షలు తప్పనిసరి అన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు, ఆత్మకూరు ఆర్డిఓలు నాగసంతోష్ అనూష, పావని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, వివిధ ప్రాజెక్టుల అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆదేశాల మేరకు వైసిపి నేతల్ని పార్టీలో చేర్చుకుంటా

కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకే వైసిపి నేతల్ని తెలుగుదేశం పార్టీలో చేర్చుకుంటామని, సియం చెప్పినట్లుగా నడుచుకుంటానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానం చెప్పారు. ఒక సైనికుడిగా తెలుగుదేశం అభివృద్ధికి పాటుపడతానన్నారు. సియం ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తానన్నారు. ప్రస్తుతానికి కావలి నియోజకవర్గం లో ఇతర పార్టీల వారిని ఎవరిని చేర్చుకోమని ముఖ్యమంత్రి చెప్పలేదని దగుమాటి స్పష్టం చేశారు. కావలి నియోజకవర్గంలో టిడిపిలో చేరేందుకు కొంతమంది నేతలు ఉవిళ్ళూరుతున్న తరుణంలో దగుమాటి చంద్రబాబు ఆదేశాలే తనకు శిరోధార్యామని తెలిపారు.

వర్షాలు రాకతో పంటలకు సమృద్ధిగా నీరు...వర్షాల రాకతో పంటలకు సమృద్ధిగా నీరు వచ్చి చేరిందని రైతులు ఇక పంటలు పండించుకోవచ్చని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన రామరాజ్యాన్ని తలపిస్తుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తూ పాడిపంటలతో సస్యశ్యామలం కానుందన్నారు. పూడుకుపోయిన పంట కాలువలు, తెగిపోయిన కాలువలు అన్నింటిని టిడిపి పాలనలో మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. అన్ని చెరువులు నీటితో నిండి జలకళ సంతరించుకున్నాయన్నారు. త్వరలో ఐఎబి మీటింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. ఐఎబి మీటింగ్ పెట్టి కావలి కాలువకు నీళ్లు వదిలే కార్యక్రమాన్ని కూడా చేపట్టబోతున్నామన్నారు. రైతులందరూ పంటలు పండించుకునే విధంగా సాగునీరు అందించడం జరుగుతుందన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం...కావలి మున్సిపల్ ఎన్నికలు డిసెంబరులో కానీ జనవరిలో కానీ జరుగుతాయని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. గతంలో వైసిపి పాలనలో చౌదరిపాళెం గ్రామాన్ని మున్సిపాల్టీలో విలీనం చేసేందుకు ప్రణాళిక రూపొందించడంతో ఆ గ్రామస్తులు కోర్టును ఆశ్రయించారన్నారు. దీంతో కొనేళ్లుగా మున్సిపల్ ఎన్నికలకు బ్రేక్ పడటం తెలిసిందేనన్నారు. తెలుగుదేశం పాలనలో చౌదరిపాళెం గ్రామం విలీనాన్ని రద్దు చేయడంతో మున్సిపల్ ఎన్నికలకు సుగమం అయిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తామన్నారు.గత పాలనలో వైసిపి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి చేసిన దుర్మార్గపు పనుల వల్ల కేంద్ర నిధులు ఆగిపోయాయన్నారు. మున్సిపల్ పాలన లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరుపుతామన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, అల్లూరు మండల నేత బీద గిరిధర్, కావలి రూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, సోమశిల మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులతో సమీక్ష



నెల్లూరు అర్బన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త వ్యవసాయ సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాల సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్నందున రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు పురుగుమందులు కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో రైతుల భూములకు సంబంధించి వాటి నమూనా పరీక్షలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులు పండించే పంటలకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర కంపెనీలతో అనుసంధానం చేసుకుని వారికి చేరువ చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాల మేరకు రైతుల భూములకు సంబంధించి ఈక్రాప్ నమోదు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రధానమంత్రి కిసాన్ పథకం క్రింద రైతులను రిజిస్ట్రేషన్ చేసి వారికి అవసరమైన ఇన్‌పుట్ సబ్సీడీని పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హత కలిగిన రైతులందరికీ క్రాస్ కల్టివేషన్ గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని ఆయన అధికారు లను ఆదేశించారు. జిల్లాలో ఉద్యానవన పంటలు ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు ఉద్యానవన పంటలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉద్యానవన పంటలను నిల్వ చేసుకోవడానికి కలెక్షన్ సెంటర్లను, రైపనింగ్ సెంటర్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

పదవ తరగతి విద్యార్థి జీవితంలో కీలకం

కోవూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త : విద్యార్థి దశలో పదవ తరగతి అనేది అత్యంత కీలకమని, ఈ సమయంలోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ప్రతి విద్యార్థి పట్టుదలతో ముందుకు సాగాలని మండల విద్యాశాఖ అధికారి-2 వై. వెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరులోని వచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు సంబంధించి ఇంగ్లీష్ పరీక్షను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో పలు విషయాలపై చర్చించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను పూర్తిగా ఆకళింపు చేసుకుని మంచి ఫలితాలు సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీతా మాధురి, తదితరులు ఉన్నారు.

అయోడైజడ్ ఉప్పుతో అనేక ఉపయోగాలు

సీతారామపురం అక్టోబర్ 22 ప్రభాతవార్త : పిల్లల శారీక మానసిక ఎదుగుదలలో అయెడైజడ్ ఉప్పు ఎంతగా నో ఉపయోగపడుతుందని డాక్టర్ ఎ.స్వప్న పేర్కున్నారు.నేషనల్ అయోడైజడ్ డెఫిషియన్స్ డిజాష్టర్ కంట్రోల్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు అక్టోబర్ 21 నుండి 27 వరకు ఈ వారోత్సవాలను నిర్వహిస్తామని అన్నారు.ముఖ్యముగా విద్యార్థులలో శక్తి మరియు మేదస్సు వికాశానికి అయోడైజడ్ ఉప్పు ఎంతగానో ఉపయోగపడుతుందని వారి మెదడును ఉత్తేజ పరచి పిల్లల చదువులో తెలివిగా ఉంటారని అన్నారు. జనాభాలో 2/3 వంతు మంది అయోడిన్‌లోపంతో బాధపడుతున్నారని అన్నారు. ఈలోపం వల్ల గర్భవతులలో స్టిల్‌భర్త్ అబాషన్లు జరుగుతున్నాయని అన్నారు.ఇంకా మరెన్నో సమస్యలు ఉత్పన్న మౌఐతాయని అన్నారు. కావునా ప్రతి ఒక్కరు ఆయోడిన్ ఉప్పుని వాడాలన్నారు. అందులో భాగంగా హాస్టల్‌లోని వంటగది నందు ఉప్పును పరిక్షించారు.ఈకార్యక్రమంలో ఆరోగ్యకేంద్ర సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గోన్నారు.

నూతన గృహ ప్రవేశంలో దంపతుల్ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దగుమాటి

కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నె గ్రామానికి చెందిన మోర్ల వీరనారాయణ, తిరుపతమ్మ దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో మంగళవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. దంపతుల్ని ఆశీర్వదించారు. సత్యనారాయణ స్వామి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వసాధారణంగా గ్రామసభ



కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 22, ప్రభాతవార్త : మండలంలోని నార్త్ రాజుపాలెం, రామన్నపాలెం గ్రామ సచివాలయాల్లో రీ సర్వే గ్రామ సభ తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూములకు సంబంధించి అవకతవకలు జరిగి ఉంటే తెలియజేయాలని భూమి విస్తీర్ణం తద్వారా తెలపడం జరుగుతుంది. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ, వీఆర్ఓ, గ్రామ నాయకులు దయాకర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పలుకూరు, మహాదేవపురంలో పాలం పిలుస్తోంది

కందుకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : కందుకూరు మండలంలోని పలుకూరు, మహాదేవపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. రాము మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులకు కావాల్సిన శనగ విత్తనాలను పంపిణీ చేయుటకు కాక్ 2 రకం పూర్తి ఖరీదు రూ.12,100, 25శాతం రాయితీ మినహా రైతు కట్టాల్సిన రూ.9075అని, జేజీ 11 రకం పూర్తి ఖరీదు రూ.9400 కాగా 25శాతం రాయితీపోను రూ.7050, కాక్ 2 రకం 1800 క్వింటాళ్లకు, జేజీ 11 రకం 5 క్వింటాళ్ళు మండలానికి మంజూరయ్యాయని, కావున రైతులు మీ రైతు సేవ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే విత్తనాలను ట్రైకోడెర్మా విరిడితో విత్తన శుద్ధి చేసుకోవాలని, వేరు కుళ్ళు నుండి కాపాడుకోవచ్చని తెలియజేశారు. మండల వ్యవసాయ కార్యాలయంలో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. మినుము మిని కిట్స్ వీబీఎన్ 8 రకం విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. తదుపరి పొలంలో వేసిన మినుము పంటను పరిశీలించారు. ప్రస్తుతం మినుము 15-20 రోజుల పెరుగుదల దశలో ఉన్నది కావున కలుపు నివారణకు గొర్రుతో అంతర కృషి చేయాలని, లేదా గడ్డి జాతి మొక్కల నివారణకు ఇమాజిటాఫిర్ 5 శాతం లేదా ఫోమాసఫెన్ క్విజలోపాస్ 12.5 శాతం , ఇథైల్ 5 శాతం ఎకరాకు 400 మి.లీ చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. పశువైద్యాధికారి సుధాకర్ మాట్లాడుతూ ఆశాఖలో అమలయ్యే పథకాల గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయ అధికారిణి డి.ధనమ్మ మాట్లాడుతూ పంటలపై అమావాస్య, పౌర్ణమి రోజుల్లో వేప కషాయాలు పిచికారి చేస్తే పురుగుల గుడ్లు నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలుకూరు గ్రామ ఉద్యానసహాయకురాలు ఐ.బ్రహ్మణి, మహాదేవపురం గ్రామ వ్యవసాయ సహాయకులు నసీర్ భాష, రైతులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్ లబ్ధిదారులకు అవగాహన

వరికుంటపాడు,అక్టోబర్ 22,ప్రభాతవార్త : పీఎం కిసాన్ లబ్ధిదారులకు నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మండల వ్యవసాయాధికారి వి.రవికుమార్ అన్నారు.మంగళవారం మండలంలోని నల్లబోతులవారి పల్లి గ్రామంలో పీఎం కిసాన్ సమస్యలను రైతుల నుండి అడిగి తెలుసుకొని అవగాహన కల్పించారు.అనంతరం తూర్పు బోయమడుగుల,కాంచెరువు గ్రామల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.పంటలలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.పలు పంటలను పరిశీలించి,రైతులకు సలహాలు అందించారు.ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రవికుమార్ మాట్లాడుతూ పీఎం కిసాన్ లబ్ధిదారులు నిర్ణిత సమయంలోగా ఈ-కేవైసి చేసుకోని కారణంగా ,లబ్ధిదారుల యొక్క ఆధార్ నెంబర్ పొలం ఖాతానెంబర్ కు మ్యాపింగ్ లేనందున పీఎం కిసాన్ నగదును పొందలేకపోతున్నారనీ ఆ సమస్యలను గుర్తించి అటువంటి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.మండలంలో పీఎం కిసాన్ కు సంబందించి ఏమైనా సమస్యలు ఉంటే మండల వ్యవసాయాధికారి కార్యాలయాన్ని,లేక రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమములో గ్రామ వ్యవసాయా సహాయకులు ఆదిత్య,పవన్ ,రైతులు పాల్గొన్నారు.

25న చవట చేను చాకిరేవు వేలం పాట

విడవలూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త మండలం రామతీర్థం ఆధీనంలో ఉన్న చవటచేను, చాకిరేవు గుంటలు 25వ తేదిన మధ్యాహ్నం రెండు గంటలకు 1434 ఫసలిలో భాగంగా బహిరంగ వేలం పాట జరుగునని కార్యదర్శి జల్లి శ్రీవిద్య తెలియజేశారు. వేలం పాటలో పాల్గొనవల్సిన వారు వెయ్యి రూపాయిలు దరవత్తు చెల్లించి పాల్గొనవచ్చని తెలిపారు.

ఇనమడుగు పీహెచ్‌సీ వైద్యునిపై విచారణ

కోవూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎన్. నిరంజన్‌పై మంగళవారం టీబీ , ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి విచారణ అధికారిగా వచ్చి కేంద్రంలో నెలకొన్న పలు సమస్యలపై నిశిత విచారణ చేపట్టారు. ఈ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎంపీహెచ్ఏలు పి. సుబ్రహ్మణ్యం, కె. చంద్రకిరణ్‌లను ఈ కేంద్రంలో సక్రమంగా తాము చెప్పినట్లుగా విధులు నిర్వహించలేదని ఆగ్రహించిన డాక్టర్ నిరంజన్ వారిరువురిని డీఎంహెచ్‌వో కార్యాలయానికి సరెండర్ చేశారు. ఈ మేరకు డాక్టర్‌కు సంబంధించి గ్రామస్తుల నుంచి ఆరోగ్య సిబ్బంది నుంచి వైద్య ఆరోగ్య శాఖకు ఫిర్యాదులు వెళ్లిన నేపథ్యంలో మంగళవారం డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి నిశిత విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇరువురు ఎంపీహెచ్ఏల నుంచి ఫిర్యాదుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని వారి దగ్గర నుంచి తీసుకున్నారు. అదేవిధంగా ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది, కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగుల నుంచి ఈ విచారణకు సంబంధించి పలు విషయాలను కూడా విచారణ అధికారులు స్వీకరించారు. మొత్తం ఈ నివేదికను ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఈ సందర్భంగా విచారణ అధికారికి తెలిపారు. ఈ సందర్భంగా ఇనమడుగు గ్రామానికి చెందిన ఆత్మ మాజీ చైర్మన్ కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమా, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులు, పెంచలయ్య, చైతన్య, శ్రీహరిలు గ్రామస్తుల తరపున వెళ్లి విచారణ అధికారితో మాట్లాడారు. ఈ వైద్యులు విధి నిర్వహణ సమయంలో కిందిస్థాయి సిబ్బందిని నానా విధంగా దుర్భాషలాడడం చేస్తున్నారని, అదేవిధంగా తమ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆస్పత్రి పని వేళల్లో కూడా నిద్ర పోతున్నారని ఈ విషయాలను వారి దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంతంలో ఇనమడుగు గ్రామానికి చెందిన గ్రామస్తులు హాజరుకావడం కొసమెరుపు..

పికెపాడులో మాతమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట

అనంతసాగరం, అక్టోబర్22ప్రభాతవార్త: మండలంలోని పడమటికంభంపాడు గ్రామంలో శ్రీమాతమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని మంగళవారం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మొదటిరోజు గణపతి పూజ చేసి రెండవరోజు గ్రామోత్సవం నిర్వహించారు. సర్పంచ్‌కత్తి లావణ్య వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కత్తిపెంచలయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తప్పనిసరిగా పారిశుధ్య పనులు చేపట్టాలి

అనంతసాగరం, అక్టోబర్22ప్రభాతవార్త: మండలంలోని అన్ని గ్రామాల్లో తప్పనిసరిగా పారిశుధ్య పనులు చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన అనంతసాగరంలోని ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి రోజు తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని రోడ్లపై మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని పారిశుధ్య కార్యక్రమాలు చేయాలని పిఆర్ఒఎన్ఇ యాప్‌లో నమోదు చేయాలని , ట్యాంక్‌క్లీంగ్ తదితర అంశాలను గురించి ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పాతాళపల్లిలో గ్రామ సభ

అనంతసాగరం, అక్టోబర్22ప్రభాతవార్త: మండలంలోని పాతాళపల్లి సచివాలయంలో మంగళవారం తహసిల్దార్ వీరవసంతరావ్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా భూ రీసర్వే లో వచ్చిన సమస్యల గురించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. గ్రామం నుండి అడవిలోకివెళ్ళే దారి లేకుండా ఆక్రమించుకుంటున్నారని ఆ సమస్యపై చాలా కాలంగా అర్జీలు ఇస్తున్నా పరిష్కారం దొరకడం లేదని కొంతమంది గ్రామస్తులు తహసిల్దార్ కు విన్నవించారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

నెమళ్ళదిన్నె,గంగవరంలో పాలం పిలుస్తోంది

సీతారామపురం అక్టోబర్ 22 ప్రభాతవార్త : సీతారామపురం మండలంలోని నెమళ్ళ దిన్నె,గంగవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి పి.చెన్నారెడ్డి నిర్వహించారు. అనంతరం గ్రామ సభలో ఆయన మాట్లాడుతు 90 శాతం సబ్సిడిపై డ్రిప్ పరికరాలు,50 శాతం సబ్సిడిపై స్ప్రింకర్లు అందచేస్తున్నట్లు తెలిపారు.రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద రిజిస్టేషన్ చేయించుకోవాలని కోరారు. నెమళ్ళదిన్నెలో సాగులో ఉన్న కందిపంటను ఆయన పరిశీలించారు.అనంతరం గంగవరంలో వరిపంటను పరిశీలించారు.వరిలో ఆకుచుట్టు పురుగును గుర్తించారు.నివారణ మార్గాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఏఇఒ సాంబశివయ్య, వివిహెచ్ శైలంద్ర,ఏఎంసి మార్కెట్ యార్డు అసిస్టెంట్ చిరంజీవి,రైతులు పాల్గొన్నారు.

సంఘమిత్ర కార్యాలయంలో రికార్డులు తనిఖీలు

విడవలూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : మండల సంఘమిత్ర కార్యాలయంలో వివోఏలు నమోదు చేసిన రికార్డులను మంగళవారం ఏపిఎం వెంకమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రమణయ్య, హరిలు మండలంలో ఉన్న పొదుపు గ్రూపులో సంబంధించి వివోఏల దగ్గర రికార్డులను పరిశీలించి తనిఖీలు చేశారు. ఏపిఎం మాట్లాడుతూ వివోఏలు రికార్డులను జాగ్రత్తగా నమోదు చేయాలి. ప్రతి మూడు నెలలకు జరిగే తనిఖీల్లో పూర్తి రికార్డు ప్రక్రియను అందజేయాలని హెచ్చరించారు. రికార్డుల తనిఖీఉఉ నెలలకు చేయడంతో పలు అనుమానాలు గుప్పుమంటున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. మూడూ నెలలకు జరగాల్సిన తనిఖీలు ఆరు నెలలకు జరగడం ఏమిటని పలు అనుమానాలు వెళ్తువెత్తుతున్నాయి.

రెండుబైకులు ఢీ ఇద్దరికి తీవ్రగాయాలు

నంగం అక్టోబర్ 22 ప్రభాతవార్త : నంగం మండలం ఉడహౌస్‌పేట సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది.ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనగా ఇద్దరికి స్వల్పగాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ రాజేష్ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

గుడ్లూరు సచివాలయం-1లో ఆధార్ కేంద్రం ఏర్పాటు

గుడ్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : గుడ్లూరు గ్రామంలో ప్రజల ఆధార్ కష్టాలను తీర్చుటకు గుడ్లూరు గ్రామ సచివాలయం-1లో మంగళవారం ఆధార్ కేంద్రాన్ని ప్రభుత్వ అధికారులు అధికారికంగా ప్రారంభించారు. గ్రామంలో ఆధార్ సమస్యలు ఉన్న వారు ఎవరైనా సరే ఈ ఆధార్ కేంద్రానికి వచ్చి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని, ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఈ కార్యక్రమంలో గ్రామవీఆర్వో చలమారెడ్డి, కంప్యూరేటర్ దత్తాత్రేయ, అగ్రికల్చర్ సహాయకులు భార్గవి, తెలుగు యువత అధ్యక్షులు చెన్నారెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గుళ్లపాలెం ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ గోవర్ధన్

గుడ్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : మండలంలోని గుళ్లపాలెం ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలను సోమవారం గుడ్లూరు ఎంఈఓ గోవర్ధన్ ఆకస్మిక తనిఖీ చేశారు. పలు రికార్డులను, విద్యార్థుల నోటు పుస్తకాలను, వర్క్‌బుక్స్‌ను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనంను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో సరదాగా ఎంఈఓ మాట్లాడారు. పాఠశాల వాతావరణం వారికి సంతృప్తిగా ఉందా అని, ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు. అనంతరం రాళ్లపాడు ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలను ఎంఈఓ గోవర్ధన్ సందర్శించారు. అక్కడ కూడా పాఠశాల వసతులు, మరుగుదొడ్ల శుభ్రత, తరగతి గదుల వాతావరణం, పాఠశాల పారిశుధ్యంను గురించి పరిశీలించారు. పాఠ్యాంశాలకు సంబంధించి కొందరిని ప్రశ్నలు అడిగి తద్వారా విద్యార్థుల అభ్యసన సామార్థ్యాలను పరీక్షించారు.

చెమిడిదపాడు శ్రీపంచముఖ ఆంజనేయస్వామి వారి ఆలయం నిర్మాణం కోసం 50బస్తాల సిమెంట్‌కు రూ.16వేలు విరాళం

గుడ్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామ బస్టాండ్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీరామ భక్త భవిష్యత్ బ్రహ్మ శ్రీ పంచముఖ ప్రసన్నాంజనేయస్వామి వారి ఆలయం నిర్మాణం కోసం దాతల నుంచి విరాళాలు అందుతున్నాయి. కందుకూరుకు చెందిన జీవిఎన్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత శ్రీగుండవరపు నరసింహారావు ధర్మపత్ని శారద 50 బస్తాల సిమెంటుకు రూ.16వేలు విరాళం ట్రస్టు అధ్యక్షులు ఆలూరి వెంకట హనుమంతురావుకు చెక్కు ద్వారా ఇవ్వడం జరిగింది. వారికి ఆ సీతారామలక్ష్మణ భరత శతృఘ్న సమేత శ్రీ సువర్చలా పంచముఖ ఆంజనేయస్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ట్రస్టు తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం భక్తులు శ్రీ రామ నామ జపం చేస్తూ ఇటుకలతో పాటు ఒక్కొక్కరు ఒక్కొక్క సిమెంటు బస్తా ఆలయ నిర్మాణం కోసం భక్తులు సమర్పిస్తున్నారని, ఇలా ఇచ్చిన భక్తులు దాతల గ్రోత నామాలతో పూజ చేయడంతో పాటు ఒక బస్తాకు ఒక సారి చాలీసా పారాయణం చేసి ఆలయ నిర్మాణంలో వినియోగిస్తున్నట్లు ట్రస్టు అధ్యక్షులు ఆలూరి వెంకట హనుమంతరావు తెలిపారు. ఆలయం మండపం నిర్మాణం పూర్తి అయిందని, 54 అడుగుల ఎత్తు విరాట్ ఆంజనేయస్వామి వారి విగ్రహం నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో కోటి హనుమాన్ చాలీసా పారాయణ యజ్ఞంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణం పూర్తి ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. చాలీసాతో పాటు 108 కోట్ల శ్రీ రామనామ తారక మహామంత్ర జపం యజ్ఞంలో భాగస్వాములు అయిన బక్తులు ఇప్పటి వరకు 28,56,73,198 సార్లు శ్రీ రామనామ మహామంత్ర జపం చేశారని, చాలీసా పారాయణం, 1,43,84,823 సార్లు చేశారని ట్రస్టు అధ్యక్షుడు తెలిపారు. భవిష్యత్ బ్రహ్మ అవతారంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారి ఆలయ నిర్మాణం పనులు చెమిడిదపాడులో జరుగుతున్నాయి.

దుప్పళంపాడు, పురేటిపల్లిలో పాలం పిలుస్తోంది

గుడ్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : మండలంలోని దుప్పళంపాడు, పురేటిపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వ్యవసాయశాఖ, అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో రైతు ఎంతో ఉపయోగకరమైన పాడి పంటలు యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరిస్తూ చదవగలిగిన ప్రతి రైతు సంవత్సరపు చందా రూ.300లు చెల్లించి సబ్స్క్రిప్షన్ తీసుకున్న యెడల ప్రతి నెల పాడి పంటలు మాసపత్రిక నేరుగా రైతు అడ్రస్‌కు లేదా రైతు సేవా కేంద్రానికి వచ్చును. దీని యందు వ్యవసాయ, అనుబంధ శాఖల యొక్క అవసరమైన పూర్తి సమాచారం అందించబడును. కావున రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగించుకోవాల్సిందిగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు అనిల్, ప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

అపరిశుభ్రతే అనారోగ్యానికి మూలం-సీహెచ్‌వో శివరామ్

వలేటివారిపాలెం అక్టోబరు 22, ప్రభాతవార్త : కాకర్లపాలెంలో విషజ్వరాలు విజృంభణకు అపరిశుభ్రతే మూలమని కమ్యూనిటీ హెల్త్ అధికారి పి.శివరామయ్య అన్నారు.ముండి పంచాయతీలోని ఈ గ్రామంలో గతకొన్నిరోజులుగా ప్రజలు విషజ్వరాలబారిన పడుతున్నారు.ప్రతి ఇంటిలో రోగులు ఉన్నారు.దీంతో వీరంతా సమీపంలో వలేటివారిపాలెం, కందుకూరుల్లోని ప్రైవేటు హాస్పటల్స్‌లో వైద్యసేవలు పొందుతున్నారు.ఈ నేపద్యంలో సోమమంగళవారాలలో స్థానిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు.డాక్టర్ శివసిద్దప్ప ఆధ్వర్యంలో రోగులను పరీక్షించారు. 15మందికి వైరల్ జ్వరాలు, 10మందికి పైగా ఒళ్లునొప్పులుతోబాధపడుతూ శిబిరానికి వచ్చారు.గ్రామంలో జ్వరాలు ముసురుతున్నాయి. ఈ సందర్భంగా హెల్త్ అధికారి శివరామయ్య మాట్లాడుతూ గ్రామంలో అపరిశుభ్రత విలయతాండవం చేస్తుంది.సైడు డ్రైన్లు తోపాటు మురుగుకుంటలు, బావులు తదితర నీటివనరులు దోమలు ఉత్పత్తికేంద్రాలుగా మారాయన్నారు. తద్వారా జ్వరాలు తాత్కాలికంగా తగ్గిన దోమలు వలన మరలా జ్వరాలు ప్రభలుతు న్నాయన్నారు. పరిసరాలతోపాటు వ్యక్తిగతశుభ్రతపై శ్రద్ధకనవరచాలని ఆయన ప్రజలు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ శిరీషా,ఏఎన్ఎం ప్రమీల,వైద్యసిబ్బంది నవమణి, కేతుర,వరమ్మ,వెంకటలక్ష్మి, కృష్ణాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులుకు యాజమాన్యపద్ధతులపై అవగాహన

వలేటివారిపాలెం అక్టోబరు 22, ప్రభాతవార్త : రైతులు యాజమాన్యపద్ధతులపై అవగాహన కల్గిఉండాలని కందుకూరు కృషివిజ్ఞానకేంద్రపు సీనియర్ శాస్త్రవేత్త డా॥ ప్రసాద్‌బాబు అన్నారు.మంగళవారం వలేటివారిపాలెంలో మండల వ్యవసాయ అధికారి హేమంత్‌భరత్ కుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతుభరోసా కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంకభూపాలపురం, వలేటివారిపాలెం గ్రామాల రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని రైతులుకు వ్యవసాయసాగులో చేపట్టాల్సిన పలు సలహాలు సూచనలు చేశారు.యాజమాన్యపద్ధతులపై శిక్షణ ఇచ్చారు. మిరపనారు,పొగాకు,వరి తదితర పంటలసాగులో దుక్కి మొదలు పంట చేతికొచ్చెంతవరకు చేపట్టాల్సిన విధివిదానాలను వివరించారు. నారు,నీరు,దుక్కి,కలుపు,ఎరువులు పురుగు మందులు పిచికారీ తదితర అంశాలలో చేపట్టాల్సిన మెళుకవలను వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా॥వెంకటేష్,డా॥వివేక్, వ్యవసాయసిబ్బంది రవీంద్ర, నాగరాజుమురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పితే అంతే

కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 22, ప్రభాతవార్త : మండలం టపాతోపు వంతెన క్రింద వరద నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైల్వే వంతెన పై రేకులు ఏర్పాటు చేయడంతో వంతెన కింద చీకటి మయంగా మారి ఎదురుగా వచ్చే వాహనం గుర్తుపట్టలేక ప్రమాదాలకు చోటు చేసుకుంటుంది. వర్షపు నీరు నిల్వ ఉండడంతో మురికి నీరుగా తయారయ్యి దుర్వాసన వెదజల్లుతుంది. అయితే ఈ మార్గంలో ఎంతో మంది ఉన్నత అధికారులు వస్తు వెళ్తుంటారు. తప్పు పట్టుంచుకునే వారె లేరని వాహనదారులు వాపోతున్నారు.

అలగానిపాడులో గ్రామ సభ

విడవలూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : మండలం అలగానిపాడు గ్రామంలో రి సర్వే గ్రామ సభ కార్యక్రమాన్ని పంచాయితీ కార్యాలయంలో తహశీల్దార్ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు రిసర్వే చేసినప్పుడు అవకతవకలు జరిగి ఉంటే తెలియపరచాలి. అదే విధంగా సర్వే నెంబర్లు అడంగల్ 1బి సమస్యలపై కూడా భూమి విస్తరణం బహిరంగంగా తెలియపరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మస్తాన్ భాష, వీఆర్ఓ, సర్పంచ్, టిడిపి నాయకుడు కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మినగల్లు,పంచేడు గ్రామాలలో పాలం పిలుస్తోంది

బుచ్చి అక్టోబర్ 22 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు,మినగల్లు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి ఎం.సురేంద్రరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని తెలియజేయడం జరిగింది. రబీసీజన్లో వేసుకోవాల్సిన వరి రకాలను వాటి కాల పరిమితులను గురించి వివరించడం జరిగింది. దీర్ఘ కాలిక వరి రకాలను అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు స్వల్ప కాలిక రకాలను నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 వ వతేది వరకు వేసుకోవచ్చునని తెలియజేశారు. ప్రస్తుతం రైతులు నారుమడులు తయారు చేసుకుంటున్నందన వారికి నారుమడిలో చేపట్టవలసిన పద్ధతులను గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్యశాఖ అభివృద్ధి అధికారి పొట్టయ్య మాట్లాడుతు అక్వా కల్చర్ని సాగు చేసుకునే వాళ్ళు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఈఒలు షేక్ ఆసిమా, ఎస్ ఇందు, విఏఏ పి ఇందుప్రియ వివిఏఏ రంజిత్ మరియు రైతులు పాల్గొన్నారు.

కొండబిట్రగుంట దేవస్థానంలో దేవుని నగ మాయం..ఆలయ పూజారికి నోటీసులు

బిట్రగుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త : బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామి కైంకర్యాలకు ఉపయోగించే 55 గ్రాముల బంగారు దండ కనిపించకపోవడంతో ఆలయ ఇవో అరవ రాధాకృష్ణ అందుకు బాధ్యుడైన ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహాచార్యులకు నోటీసులు జారీ చేశారు. ఇటీవల గుంటూరు నుండి జువెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ చంద్రమౌళి స్వామి వారి నగలను పరిశీలించినప్పుడు 55 గ్రాముల స్వామి వారి పూలదండ కనిపించలేదు.స్వామి వారికి, అమ్మవార్ల కైంకర్యాలకు ఉపయోగించే బంగారు వస్తువులు అర్చకులు లక్ష్మినరసింహాచార్యులు ఆధీనంలో వుంటాయి. పది రోజుల్లో నోటీసుకు సమాధానం ఇవ్వడమే కాకుండా పూలదండ కనిపించకపోతే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని నోటీసులో పేర్కొనడంతో సర్వత్రా చర్చనీయాంశైంది. అర్చకులను వివరణ కోరగా 55 గ్రాముల స్వామి వారి పూలదండ రెండు రోజుల్లో ఆలయ ఇవోకి అందజేస్తామని కైంకర్యాల నగలు కనపడకపోవడం సర్వసాధారణమైన విషయమని వ్యంగ్యంగా సమాధానం ఇచ్చారు. దీనిపై ఇవోని వివరణ కోరగా దేవస్థానానికి సంబంధించి దాతలు ఎవరైనా వస్తు రూపేణా కానీ నగదు రూపేణా ఇవ్వాలనుకుంటే కార్యాలయంలో అందజేసితప్పనిసరిగా రసీదు పొందాలని కోరారు.

ఊటుకూరులో పాలం పిలుస్తుంది

విడవలూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : మండలంలోని అన్నా రెడ్డిపాలెం, ఊటుకూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల నందు బిపిటి 5204, కెఎన్ఎం 1638 రకాల విత్తనాలు ఉన్నాయి. రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే వర్షాలను చూసుకొని నారుమడులు పెంచుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఏఏలు, బి. కామాక్షి, పి. ప్రవీణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేటినుండి మండలంలో ప్రత్యేక ఆదార్ డ్రైవ్ కార్యక్రమం

కలిగిరి, అక్టోబర్22, ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వం ఆదేశానుసారం కలిగిరి మండలంలో నేటినుండి ప్రత్యేక ఆదార్ డ్రైవ్కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుకలిగిరి యంపిడిఓ ప్రత్యూష తెలిపారు.సోమవారం యంపిడిఓ తన కార్యాలయంలో విలేఖర్లుతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ఆదార్ డ్రైవ్కార్యక్రమాన్ని జిల్లా కలక్టర్ ఆదేశానుసారం చేపట్టండం జరిగిందన్నారు.100కి 100శాతం ఆదార్ డ్రైవ్ మరియూ న్యూఎన్రోల్మెంటు కార్యక్రమంచేపట్టడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతాలలోకి తాను స్వయంగా వెళ్లి వారిచేత ఆదార్ కార్డులు తీయించుకు నేవిదంగా పనేచేస్తున్నామన్నారు.అదేవిధంగా ప్రహరీ ఉన్న ప్రతి పాశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు యంపిడిఓ తెలిపారు.

ఆధార్ ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగ పరచుకోవాలి

వింజమూరు, అక్టోబర్22ప్రభాతవార్త: వింజమూరు మండలంలో జరుగుతున్న ఆధార్ ప్రత్యేక నమోదు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ శ్రీ నివాసులు తెలిపారు. మంగళవారం వింజ మూరు మండల పరిధిలో ఊటుకూరు, వింజమూరు-2 సచివాల యంలో ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్ య్రమంలో ఆధార్కార్డులో చేర్పులు, మార్పులు , ఫోన్నెంబర్ అనుసంధానం , బయోమెట్రిక్ అప్డే చేస్తారన్నారు. ఈనెల 25వరకు నిర్దేశించిన సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ శిబిరం నిర్వహిస్తారని ఎంపిడిఓ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆధార్ సూపర్వైజర్లు అబ్దుల్బాషా, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

గండిపాలెం జలాశయంలో పెరిగిన నీటిమట్టం

ఉదయగిరి,అక్టోబర్ 22,ప్రభాతవార్త: ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలో గల చెంచు రామయ్య ప్రాజెక్టులు ఈ మధ్య కురిసిన వర్షాలకు దాదాపుగా 12 అడుగుల మేర నీరు వచ్చి చేరిందని ఇరిగేషన్ శాఖ డీఈ చంద్రమౌళి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ నుండి వస్తున్న నీరు జలాశయం లో చేరడంతో నీటిమట్టం పెరిగిందని రాబోయే రోజుల్లో మరికొన్ని వర్షాలు ఉన్నందున జలాశయంలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని తెలిపారు.గండిపాలెం జలాశయం కింద ఉన్న ఆయకట్టు రైతులకు జలాశయంలోనికి వస్తున్న నీటి వలన కొంతమేర ఉపశమనం కలిగిస్తుందని అన్నారు.ప్రాజెక్టుకు సంబంధించిన సిబ్బందితో తనిఖీలు చేస్తున్నామని తెలిపారు.

పుస్తక పఠనంతో జ్ఞానం లభిస్తుంది

కందుకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివితేనే అన్ని విషయాలు తెలుసుకునే జ్ఞానం లభిస్తుందని కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్బాబు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద విశాలాంధ్ర బుక్ హౌస్ను కందుకూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి బూసి సురేష్బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏం జరుగుతుందని తెలుసుకునే దానికి విశాలాంధ్ర బుక్ హౌస్ ద్వారా ప్రజలందరికి తెలుసుకునేలా అన్ని రకాల పుస్తకాలను ఒక చోటకు చేర్చి పాఠకులకు అందిస్తుందన్నారు. నేటి యువతకు చరిత్రకారులు, యోధులు, పోరాట వీరులు దేశ నాయకులతో పాటు ఎన్నో రకాల వాటి గురించి తెలియని, ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో యువత పక్కదారి పడుతుందని, వారికి దేశ చరిత్ర గురించి, అనేక పోరాట యోధుల గురించి మంజి జ్ఞానం అవలంభించే విధంగా అన్ని రకాల పుస్తకాలను వారికి అందుబాటులో ఉంచటం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు. విశాలాంధ్ర బుక్ హౌస్ ప్రతి సంవత్సరం కందుకూరు రావడం జరుగుతుందని, కందుకూరుతో పాటు రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాలకు వెళ్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా విశాలాంధ్ర బుక్ హౌస్ ఉంటుందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందమోహన్, సీపీఐ నాయకులు ఉప్పుటూరు మాధవరావు, విశాలాంధ్ర బుక్ హౌస్ నిర్వాహకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

సంయమనంగా ఉండండి...కార్యకర్తలకు అండగా ఉంటా

బిట్రగుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త : కావలి నియోజకవర్గంలోని వైసిపి నాయకులకు, కార్యకర్తలకు తాను అండగా వుంటానని అధికార పార్టీల నేతల కవ్వింపు చర్యలకు రెచ్చిపోవద్దని కావలి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి చెప్పారు. మండల కేంద్రమైన బోగోలులో పలువురిని పరామర్శించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం పార్టీ కార్యాలయంలో ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2027 సంవత్సరంలో జమిలి ఎన్నికలు రాబోతున్నాయని మళ్లీ మనం అధికారంలోకి వస్తున్నామని అప్పటి వరకు నేతలు, కార్యకర్తలు సంయమనం పాటించాలన్నారు. అధికార పార్టీ నేతలు కవ్వింపు చర్యలకు దిగినా రెచ్చిపోకుండా వుండాలని సూచించారు. గత ఐదు సంవత్సరాలుగా తమ ప్రభుత్వం అధికారంలోకి వుండి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి కాగానే ప్రజలకు పలు పథకాలు అందకపోవడంతో లబ్ధిదారులు తాము మోసపోయామని ఆవేదన చెందుతున్నారన్నారు. ఇటీవల బోగోలులో జరిగిన పరిణామాలపై ఆయన ఆరా తీశారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్తో పాటు సీనియర్ నేతలు పాల్గొన్నారు.

26న మండల సమావేశం

కలిగిరి, అక్టోబర్ 22, ప్రభాతవార్త: ఈనెల 26 శనివారం కలిగిరి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలిగిరి మండలయంపిడిఓ ప్రత్యూష తెలిపారు. శనివారం ఉదయం 11గంటలకు జరిగే ఈసర్వసభ్యసమావేశానికి మండలంలోని అందరు సర్పంచిలు, యంపిటిసి,జడ్పీటీసి జబ్బులు ప్రజా ప్రతినిదులు ప్రాల్గొనాలన్నారు. అదేవిధంగాపాలనా పరమైన అన్ని డిపారన్టమెంటన అధికారులు ఈసమావేశానికి తప్పక హాజరుకావాలన్నారు.

డీఎస్సీ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

కోవూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త : సాంఘిక , గిరిజన సంక్షేమ శాఖలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల రెసిడెన్షియల్ శిక్షణకు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారికి 25వ తేది వరకు దరఖాస్తు తేదిని పొడిగించడం జరిగిందని, దీనిని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్డబ్ల్యూవో పి. తిరుపతయ్య తెలిపారు. కోవూరులోని కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ డీఎస్సీ శిక్షణను వంద రోజుల పాటు ఎస్సీ , ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్షియల్ విధానంలో మంచి పేరు ప్రఖ్యాతలు గల కోచింగ్ సెంటర్లలో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల నుంచి స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేసి వారికి ఉచితంగా ఈ డీఎస్సీ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన వారు ఈ నెల 25వ తేది లోగా దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

దివ్యాంగుల కాలనీలో రోటరిక్లబ్ వస్త్రాలు పంపిణి

కావలి రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కావలి దివ్యాంగుల కాలనీలో నీరుచేరి దివ్యాంగులు ఎన్నో ఇబ్బందులు పడుతుండటంతో కావలి రోటరిక్లబ్ సహకారంతో దివ్యాంగుల కాలని అధ్యక్షులు, టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో వెయ్యిరూపాయలు విలువచేసే రగ్గు, చీర, లుంగి, టవలు కలిగిన కిట్టును 30మందికి అందచేశారు. ఈ సందర్భంగా మండవ వెంకట్రావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దివ్యాంగుల కాలనిలో వర్షపునీరు చేరి ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోటరిక్లబ్ వారిని నిత్యావసర సరుకులుకాని, మరేదైనా సహాయం చేయమని కోరడం జరిగిందన్నారు. వారు వెంటనే స్పందించి వెయ్యి రూపాయలు విలువచేసే వస్త్రాలుతో కూడిన కిట్లను అందచేశారన్నారు. ఈ సందర్భంగా రోటరిక్లబ్వారికి దివ్యాంగుల తరఫున ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రోటరిక్లబ్ అధ్యక్షురాలు స్వర్ణలత, బాధ్యులు మాధవరెడ్డి, నల్లూరు రవికుమార్, గోపికృష్ణ, ప్రసాద్, నారపరెడ్డి, దివ్యాంగులు పాల్గొన్నారు.

పేదల జీవనోపాదిని మెరుగుపరచాలి

వింజమూరు, అక్టోబర్22ప్రభాతవార్త: వింజమూరు మండలంలోని గ్రామీణ పేదల సామాజిక సమీకరణ , జీవనో పాదిని వెలుగు సిబ్బంది మెరుగుపరచాలని ఎపిఎం కృష్ణారావ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలోని సమావేశ మందిరంలో కమ్యునిటీ కోఆర్డినేటర్లతో , విఒఎలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల జీవనోపాదిని మెరుగుపరచడం ద్వారా పేదరికం తగ్గింపును సులభతరం చేసేందుకు స్వయం సహాయక సభ్యులు బలోపేతం కావాలన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సభ్యులకు జీవనోపాది కల్పించి పేదరిక నిర్మూలనపై పనిచేస్తుందన్నారు. స్త్రీనిధి, ఉన్నతి, సిఐఎస్ రికవరీ చేయాలన్నారు. లోకోస్ విపిఆర్పి, ఓఎన్డిసి , హెచ్ఒఇ,ఉమెన్ లీడ్ ఎంటర్ప్రైజెస్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి విఒఎలు వారి పరిధిలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో సిసిలు సుశీల, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, లక్ష్మీకుమారి, సునీత,వెలుగు అకౌంటెంట్ సువార్త, విఒఎలు పాల్గొన్నారు.

రాయితీ పై పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోండి వ్యవసాయాధికారి ఏ. వాసు

పొదలకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : రాయితీ పై పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి ఏ. వాసు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మరువూరు, బిరదవోలు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మినుము విజిఎన్ 5 రకమును అందరూ సాగు చేయాలని సాగులోని మెళకువలను తెలియజేశారు. అలాగే వరి కెఎన్ఎం 1638 రకంను అన్నీ ఆర్ఎస్కెలకు కేటాయించామని వాటికి కేజీకి 5 రూపాయిలు రాయితీలో ఉన్నాయని కావాల్సిన రైతులందరూ తమ ఆర్ఎస్కెలను వెళ్ళి వ్యవసాయ శాఖ వారిని సంప్రదించాలని ఈ వరి రకమును నవంబరు మొదటి వారంలో నార్లును పోసుకోవాలని విత్తనాలను చల్లుకునే ముందు సూడోమోనాస్ అనే జీవ శిలీంధ్ర నాశినితో విత్తనశుద్ధి చేసుకోవడం వలన మొదట నెలరోజుల వరకు వచ్చే తెగుళ్ళ బెడద తప్పించుకోవచ్చునని తెలిపారు. అలాగే వెటర్నరి డాక్టర్ మరువూరు డానియేలు మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల గురించి తెలుపుతూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే ఆయిల్ ఫామ్ కోఆర్డినేటర్ వినయ్, మాట్లాడుతూ ప్రస్తుతం ఆయిల్ ఫామ్ వేసుకుని రైతులకు సబ్సీడీలు ఉన్నాయని వాటి వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ ఏడుకొండల్ నాయక్, విహెచ్ఏ విజిత, వివిఎ సాయిగణేష్, రైతు సంఘ నాయకులు ప్రభాకర్ రెడ్డి, కె. శ్రీనివాసులు రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోండి

కలువాయి అక్టోబర్ 22 ప్రభాతవార్త : మండలంలోని గ్రామాలలో నిర్వహిస్తున్న ఉచిత గర్భకోశ వ్యాధుల వైద్యశిబిరాలును రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిడి నాగమణి కోరారు.రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా నిర్వహించిన వైద్యశిబిరాన్ని మండలంలోని వెరుబొట్లపల్లి గ్రామంలో పశు సంవర్దకశాఖ ఆధ్వర్యంలో కలువాయి పశుసంవర్దకశాఖ ఎ.డి అన్నపూర్ణ సిబ్బంది నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని పశులకు అనేక రకాల వైద్య పరీక్షలను వైద్యసిబ్బంది నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి డిడి నాగమణి మాట్లాడుతు పశువులకు టీకాలు వేసిన ,చూడులు కొట్టుకు పోవడం వంటి అనేక కారణాలను రైతులకు వివరించారు.పశువులకు సంక్రమించే వ్యాధులు,టీకాలపై అవగాహన కల్పించారు. తొలకరి వర్షాలు పడుతున్న కూడా సాధరణంగా పశువులలో వచ్చే వ్యాధులుకు కూడా టీకాలు వేయిస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఏడి అన్నపూర్ణ మాట్లాడుతు పశువులలో వచ్చే వ్యాధులు పట్ల రైతులు అవగాహన కలిగి ముందస్తుగా వైద్యుల సంప్రదించి నివారణ చర్యలను చేపట్టే దిశగా చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో డిఎల్డిఎ ఇఒ శ్రీనివాసరావు,పారా సిబ్బంది,సర్పంచ్ గొల్లపల్లి వెంకటరమణమ్మ, మండల ఉపాధ్యాక్షులు పంగా పెంచలనర్సా రెడ్డి, ఆనెం బాస్కర్ రైతులు పాల్గొన్నారు.

ముంగమూరులో రీసర్వేపై గ్రామసభ

బిట్రగుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త : బోగోలు మండలం ముంగమూరు గ్రామంలో మంగళవారం రీసర్వే అభ్యంతరాలపై రైతులతో తహశీల్దార్ మలిశెట్టి సురేష్కుమార్ గ్రామసభ నిర్వహించారు. గతంలో రీసర్వే జరిగినప్పుడు రైతులకు ఏదైనా అభ్యంతరాలు వుంటే గ్రామసభలో తమ దృష్టికి తీసుకువస్తే రికార్డు పరంగా తగిన ఆధారాలతో సవరించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామసభలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ గీత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వాజీద్, విఆర్వోలు పాల్గొన్నారు.

కృషి, పట్టుదలతో పాటు ఎవరికి ఇష్టమైన రంగాలను వారు ఎన్నుకోవాలి

నెల్లూరు, అక్టోబర్ 22, ప్రభాత వార్త-వైద్యం : కృషి పట్టుదలతో ఎవరికి ఇష్టమైన రంగాల ను వారు ఎంచుకుంటే అప్పుడే అందులో విజయం సాధించి, ఉన్నత శిఖరాలను అందుకోవచ్చని జిల్లా యూత్ ఆఫీసర్ డాక్టర్ ఏ.మహేందర్రెడ్డి తెలిపారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ, సెట్వెల్, నెల్లూరు ఆధ్వర్యంలో కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో మంగళవారం, బుజబుజ నెల్లూరులోని శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు విద్యార్థులకు వకృత్వ, వికాసం కెరీర్గైడెన్స్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నెహ్రూ యువకేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ డాక్టర్ ఏ.మహేందర్రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కెరీర్ డవలప్మెంట్ నిర్మించుకున్నట్లయితే జీవితంలో తిరుగు ఉండదని తెలియజేశారు. సెట్వెల్ సీఈఒ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం వారు నేరుగా మన వద్దకు వచ్చి విద్యార్థులకు వారి కెరీర్ పెంపొందించుకునే మార్గాలను, విధానాలను అనుసరించినట్లయితే ప్రతి ఒక్కరూ జీవితంలో స్థిరపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్పీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, హైస్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్య, సెట్వెల్ సిబ్బంది పాల్గొన్నారు.

డీ వార్మింగ్ను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త : కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు , విడవలూరు మండలాలకు సంబంధించి మేకలు, గొర్రెలు సంబంధించిన రైతులు ఈ నెల 31వ తేది వరకు ఉచితంగా నిర్వహించే నట్టల నివారణ మందు (డీవార్మింగ్) పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని పశు సంవర్ధక శాఖ సబ్ డివజన్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నట్టల నివారణ మందులను కోవూరు మండలానికి సంబంధించి 5500 జీవాలకు , విడవలూరు మండలానికి సంబంధించి 8500 జీవాలకు వేసేందుకు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. మేకలకు, గొర్రెలకు ఈ డీ వార్మింగ్ చేసుకోవడం వలన వాటిలో రోగనిర్ధారణ శక్తి మరింత పెరగడమే కాకుండా వాటి యొక్క ఎదుగుదల బాగా ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మేకలు, గొర్రెలు సంబంధించిన రైతులు ఈ డీవార్మింగ్ను తమ జీవాలకు వేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం వర్షాకాల సీజన్ కావడంతో చిటిక వ్యాధి నివారణకు గానూ గొర్రెలకు , మేకలకు ఈ వ్యాధికి సంబంధించిన టీకాలు పశు వైద్యశాలల్లోనూ, ఆర్బీకేల్లోనూ సిద్ధంగా ఉన్నాయన్నారు. అదేవిధంగా పశువులకు సంబంధించి గొంతు వాపు వ్యాధి నివారణకు గానూ సంబంధించిన టీకాలు కూడా సిద్ధంగా ఉన్నాయని, వీటిని పశువులకు , మేకలకు, గొర్రెలకు ఉచితంగా వేయడం జరుగుతుందని, సంబంధిత రైతులు వీటిని ఉపయోగించుకోవాలన్నారు.

గిరిజనుల ఆరాధ్య దైవం కొమరం భీమ్

కావలి రూరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త : కొమరం భీమ్ ఆదివాసీల హక్కుల కోసం పోరాడి వారికి ఆరాధ్యదైవంగా నిలిచారని సామాజిక ఉద్యమ కార్యకర్త యం.మాలకొండారెడ్డి తెలిపారు. కావలి పట్టణం వెంగళరావునగర్లోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాలలో మంగళవారం కొమరం భీమ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ కొమరం భీమ్ తెలంగాణాలోని ఆదిలాబాద్ జిల్లా ఆసిఫా మండలంలో 1901 సంవత్సరం అక్టోబరు 22వ తేది జన్మించారన్నారు. ప్రభుత్వంతో పోరాడి అశువులు బాసిన హక్కుల పోరాట యోధుడు కొమరం భీమ్ అని తెలిపారు. రాష్ట్ర యానాది సంఘాల మహాకూటమి ఉపాధ్యక్షుడు జయంపు కనకయ్య మాట్లాడుతూ గిరిజన జాతి కోసం, ఆదివాసీల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన కొమరం భీమ్ లాంటి మహనీయుల్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. గిరిజనుల హక్కులు, వారి సంక్షేమం కోసం గిరిజన ప్రజాప్రతినిధులు పోరాడి గిరిజన జాతిని అభివృద్ధి బాటలో పయనింపజేయాలని కోరారు. పీడిత ప్రజల పక్షపాతి ఐఎఎస్లకు ఆదర్శప్రాయుడు ఎస్ఆర్ శంకరన్ను ఈ కార్యక్రమంలో స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ఈశ్వరమ్మ, ఉపాధ్యాయులు బి.కిషోర్, ఎస్.సుగుణమ్మ, కళ్యాణి, జి.సురేఖ, జి.సురేష్, జి.రత్నకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నగారిపాళెం పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ సమీద్ను కలిసిన టిడిపి నాయకులు

కావలి రూరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన షేక్ అబ్దుల్ సమీద్ను మంగళవారం అన్నగారిపాళెం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా విధులకు హాజరైన సచివాలయ సిబ్బందిని కూడా కలిసి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ నూతనంగా పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన షేక్ అబ్దుల్ సమీద్ గతంలో విధి నిర్వహణలో విశేష సేవలందించి ప్రశంసలు పొందారన్నారు. అన్నగారిపాళెం పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులగం రామారావు, గోపాలపు నరసింహారావు, గోళ్ల శ్రీనివాసులు, గోళ్ల సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, జడ్డా రమణయ్య, యానాది, గోళ్ల నాగేశ్వరరావు, పిన్ని వీరయ్య, ప్రసాద్, డాన్ శ్రీను, వెంకయ్య, వెయ్యాల వెంకటేశ్వర్లు, రఘు, ఏడుకొండలు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు శివాలయంలో చోరీ



అల్లూరు, అక్టోబరు 22 ప్రభాతవార్త అల్లూరులోని శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వ రస్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున చోరీ జరిగిన సంఘటన చోటుచేసుకుంది. దేవస్థానం ఇవో చిట్టిబాబుకు వాచ్‌మెన్ ఫోన్ ద్వారా సమా చారం అందించగా ఆయన సంఘటన స్థలానికి చేరుకున్నారు. దేవస్థాన ప్రధాన అర్చకులు అనిల్‌స్వామి, ఇవో అమ్మవారి గర్భగుడిని పరిశీలించగా అమ్మవారి తాళిబొట్టు, వెండి కవచాలు కనపడలేదు. అమ్మవారి ఆలయం తలుపులు పగుల గొట్టి చోరీకి పాల్పడ్డారని తెలిపారు. దీనిపై పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్ఐ కిషోర్‌బాబు పరిశీలించారు. నెల్లూరు నుండి క్లూస్‌టీంను పిలిపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివిధ పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఇవో బండి

కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త కావలి పట్టణంలో మానస థియేటర్ పక్కన వున్న 8వ వార్డు హైస్కూలు, విశ్వోదయ బాలుర, బాలికల పాఠశాలలను కావ లి ఎంఇవో బండి గోవిందయ్య మంగళవారం తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడారు. డ్రాపౌట్, అపార్, కిచెన్ గార్డెన్, టీచ్ టూ ల్, ఎన్‌యయంయస్ తదితర అంశాలపై హెడ్మాస్టర్లతో ఆయన చర్చించారు. ఈ అంశాలలో వున్నటువంటి లోటుపాట్లను త్వరగా సవరించి పూర్తి చేయాలని ఎంఇవో బండి గోవిందయ్య ఆదేశించారు.

ఎంపిడివోకు సన్మానం

విడవలూరు, అక్టోబర్ 22, ప్రభా తవార్త మండల నూతన ఎంపిడిఓగా నగేష్ కుమారి ఇటీ వల బాధ్యతలు చేపట్టారు. మండల టిడిపి నా యకులు దూది విజ య రాఘవన్ మంగళ వా రం ఎంపిడివో కార్యాలయంలో మ ర్యాదపూ ర్వ కంగా కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు సేవలందించే అభి వృద్ధి అధికారిగా రావడం ఎంతో సంతోషకరమైన విషయమని అభినందించారు.

మాతా శిశు మరణాలను అరికట్టాలి

నెల్లూరు ,అక్టోబర్ 22,ప్రభాతవార్త-వైద్యం మాతా శిశు మరణాలనుఅరికట్టే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వైద్యు ఉద్యోగులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని సంతపేటలో ఉన్న డెఈంహెచ్ఓ కార్యాలయంలో ఆయన ఛాంబర్‌లో పెంచలయ్య అధ్యక్షతన మా తా శిశు మరణాల సబ్ కమిటీ సమీక్ష సమావేశం జరిగింది. జిల్లాలో 2024 గత ఆగష్టు, సెప్టెంబర్ నెలలో సంభవించిన 2 మాతృమరణాలు, 11 శిశు మర ణాలకు గల కారణాలు లోపాలు గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీని గుర్తించి త్వరితగతిన నమోదు చేయాలని, అన్ని రకాల పరీక్షలు తప్పనిసరిగా చేయాలని, హైరిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి సదరు గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా సంపూర్ణ ఆరోగ్య రక్షణ కల్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవం జరిగే వరకు సంబంధిత ఆరోగ్య పర్యవేక్షకురాలకు పూర్తి బాధ్యత అప్పగించాల్సిందిగా వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు జరిగేలా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, అర్హులైన ప్రతి గర్భిణి స్త్రీకి బాలింతకు జేఎస్‌వై, జేఎస్ఎస్‌కే పథకాలు కింద లబ్ధి చేకూరేలా చూడాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఏ తల్లి, బిడ్డ కూడా రక్తహీనత వలన ,సకాలంలో వైద్య సేవలు అందక మరణించినట్లు తమ దృష్టికి వస్తే సం బంధిత వైద్య ఆరోగ్య సిబ్బంది పైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పెంచలయ్య హెచ్చరించారు. ఈ కమిటీ సమీక్ష సమావేశంలో డాక్టర్ గీతాలక్ష్మీ, హెచ్ఓడీ(గైనిక్) జిజిహెచ్, డాక్టర్ వి.విజయలక్ష్మీ, అసోసియేట్ ప్రొఫెసర్ ఏపీ ఎస్ఆర్ మెడికల్ కాలేజీ, డాక్టర్ ఏ.ఉమామహేశ్వరి డీఐఓ, జీజీహెచ్ పీడీయా ట్రిషన్స్ డాక్టర్ సింధు, డాక్టర్ సంధ్య, డాక్టర్ పీఎల్ దయాకర్ పీవో(ఎఫ్‌పీసీ), డాక్టర్ ఎం.రమేష్, డీపీఎంఓ, కే.కనకరత్నం, డి.మంజుల, డీపీహెచ్ఎన్ఓ, రమేష్ ఏఎస్ఓ, సంబంధిత వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన

సైదాపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త మండల పరిధిలోని లింగన్నపాలెం, మర్లపూడి గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రంలో పొలం పిలు స్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయశాఖాధికారిణి హైమా వతి ఆధ్వర్యంలో మంగళవారం రైతులతో గ్రామసభ నిర్వహించారు.ఈ కార్య క్రమానికి నెల్లూరు ఏడీఏ శ్రీనివాసులు, డీడీఏ ఆత్మ శివనారాయణలు పాల్గొని వ్యవసాయశాఖ అనుబంధ రంగాలకు సంబంధించి ప్రభుత్వం రైతులకు అంది స్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. టీడీపీ నాయకులు వరదబండి వెంక టేశ్వర్లురెడ్డి,సుబ్బరాజు,వీహెచ్ఏమదన్, ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

కావలి, అక్టోబరు 22 ప్రభాతవార్త కావలి బైపాస్‌లో సర్వాయపాళెం క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ సుందర శ్రీనివాసరావు(53) అక్కడికక్కడే మృతి చెందాడు. కావలి రూరల్ ఎస్ఐలు తిరు మలరెడ్డి, బాజీబాబుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. తెలంగాణా రాష్ట్రం సూర్యపేట జిల్లా కరక్కాయలగూడెంకు చెందిన శ్రీనివాసరావు విశాఖ నుంచి చెన్నైకు ఐరన్ రాడ్ల లోడుతో వెళ్తూ ఆగివున్న లారీని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా రూరల్ ఎస్ఐలు తిరుమలరెడ్డి, బాజీబాబులు చర్యలు చేపట్టి కేసు నమోదు చేశారు.

రెడ్‌క్రాస్‌కి కంప్యూటర్ల వితరణ

నెల్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త-వైద్యం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎమ్మెస్సార్ స్పాస్టిక్ సెంటర్లో మానసిక దివ్యాంగుల వినియోగార్థం సబ్ కమిటీ మెంబర్లు సోము భక్తవత్సలరెడ్డి, స్మైల్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ. కొల్లు రాఘవరెడ్డి ద్వారా మునగ వెంకటేశ్వర్లు, రైస్ మిల్ ఓనర్, సూర్యనా రా యణ సింహపురి పెయింట్స్ అధినేత, పేర్ల సీతారామారావు పీఎన్ఆర్ సంస్థల అధినేత రూ.1,70,000 విలువ చేసే నాలుగు కంప్యూటర్లను జేవీఆర్ షాపింగ్ మాల్ అధినేత లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రగతి జె.శ్రీనివాసులు రూ.14,100 విలువ చేసే రెండు కుట్టుమిషన్లను స్పాస్టిక్ సెంటర్‌కు విరాళంగా స్టాస్టిక్స్ సెంటర్ కన్వీనర్ ఎంవీ సుబ్బారెడ్డికి మంగళవారం మద్రాసు బస్టాండ్ సమీపంలో ఉన్న ఆ సెంటర్లో అందజేశారు. ఎంవీ సుబ్బారెడ్డి, కన్వీనర్, దాతల సహృదయానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంసీ మెంబర్ దాసరి రాజేంద్రప్ర సా ద్ మాట్లాడుతూ తమ కేంద్రంలో బుద్ధిమాంద్యం, శారీరక వైకల్యం ఉన్న చిన్నా రులకు ఉచితంగా ఫిజియోథెరపి, స్పీచ్ థెరపి తదితర సేవలను అందిస్తున్నట్లు తెలియజేస్తూ దాతలు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలను అందించా ల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ఐఆర్‌సీఎస్ట్రెజరర్ సురేష్ కుమార్ జైన్, కోకన్వీనర్ బలరామయ్య నాయుడు, ఏకొల్లు రాఘవరెడ్డి, మునగ వెంకటేశ్వర్లు, వారి కుమారుడు జేవీయర్ సంస్థ అధినేత జయ శ్రీనివాసులు, లయన్స్‌క్లబ్ సభ్యులు, రెడ్ క్రాస్ సెక్రటరీ పి.మస్తానయ్య, ప్రిన్సిపాల్ పి.గురునాథరావు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

మామూడురు గ్రామంలో పాలం పిలుస్తాంది

చేజర్ల అక్టోబర్ 22 ప్రభాతవార్త మండలంలోని మడపల్లి మామూడూరు గ్రా మంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంపై మండల వ్యవసాయాధికారి శశిధర్ రై తులకు అవగాహన కల్పించారు. మంగళవారం ఆయా గ్రామాలలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో సమావేశం నిర్వహించారు. అనంతరం శశిధర్ మాట్లాడుతు వ్యవసాయశాఖ వాటి అనుబంధ శాఖలపై అవగాహన కల్పించారు. రైతులు నా ణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ప్రతి మంగళ వారం, బుధవారం పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించి సూచనలు సలహాలు అందిస్తారని తెలియజేశారు. పట్టు పరిశ్రమలపై ఆశాఖ అధికారి మస్తాన్ అవగాహన కల్పించారు. వరి పచ్చి శనగ రాయితీ విత్తనాలకోసం రైతులు రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

హౌసింగ్ రూ.120 కోట్ల అవినీతి
- వైసీపీ నేతల పాపాలు ఉద్యోగులకు శాపాలు

నెల్లూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త-వైద్యం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం పే దలకు నిర్మించే గృహాల్లో వైసీపీ నేతల అక్రమాలతో నూట ఇరవై కోట్లు అవి నీతికి పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియో జకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం నగరంలోని వేదాయపాలెంలో ఉన్న సోమిరెడ్డి కార్యాలయానికి సర్వేపల్లి ఎమ్మె ల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఫిర్యాదుతో జిల్లా వ్యాప్తంగా హౌసింగ్ శాఖలో జోరుగా విజిలెన్స్ విచారణ జరుగుతుండటంతో సుమారు 200 మందికి పైగా హౌసింగ్ ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితర ఉద్యోగులు చేరుకున్నారు. ఈ తరుణంలో సోమిరెడ్డి ఉద్యోగులను పేదలకు ఇళ్లు కట్టించేందుకు ఉద్యోగాలు ఇస్తే.. వారికి అన్యాయం జరుగుతుంటే ఏం చేస్తు న్నారని ప్రశ్నించారు. దాంతో వారు వైసీపీ హయాంలో మంత్రులు, ఎమ్మె ల్యేలు, నాయకుల తీవ్ర ఒత్తిళ్లతోనే తప్పులు చేసినట్లు ఉద్యోగులు వాపోయారు. అక్రమాలు జరుగుతున్నాయని తెలి సినా ఏమి చేయలేకపోయామని తెలిపిన హౌసింగ్‌శాఖ అధికారులు మొ రపె ట్టుకున్నారు. ఆ రోజే తిరుగుబాటు చేసిఉంటే తమకు ఈ రోజు ఇలాంటి పరిస్థితి వచ్చి ఉండేది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పకడ్బందీగా సాగుతున్న విచారణతో వైసీపీ కాంట్రాక్టర్ల అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నా యని సోమిరెడ్డి అన్నారు. ఇళ్ల కట్టుబడి నాణ్యత విషయంలో విచారణ జరిగితే ఇంకెన్ని కోట్లు అక్రమాలు వెలుగులోకి వస్తాయో వేచి చూడాల్సి ఉందన్నారు. వరిగొండ, వరకవిపూడి, వెంకటాచలం పరిధిలోని కాలనీలను సందర్శించి నప్పు డు తాను గుర్తించిన అంశాలను ఆయన వివరించారు. తనకు ఉద్యోగులు శత్రు వులు కాదని, పేదల ఇళ్ల అంత దారుణంగా ఉండటం చూసి చలించిపోయిన తర్వాతే నేరుగా సీఎం నారా చంద్రబాబునాయుడికి ఫిర్యాదు చేశానని సోమిరెడ్డి వెల్లడించారు. ఎవరి ప్రోద్బలంతో అక్రమాలను చూసిచూడనట్లు ఊరుకున్నారో.. వారి వివరాలను స్వచ్ఛందంగా వెల్లడించి మీ నిబద్ధతని కాపాడుకోవాలని ఉద్యోగులకు సోమిరెడ్డి సూచించారు. అక్రమాలకు పాల్పడిన వారిని కాపాడేందుకు మీరు బలి కావద్దని ఉద్యోగులకు సోమిరెడ్డి హితవు పలికారు.

ప్రారంభమైన పోలేరమ్మ జాతర మహోత్సవం



సైదాపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త సైదాపురం గ్రామ శక్తి స్వరూపిని శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం ఘనంగా ప్రారంభ మైంది. మొదటి రోజు సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఘటోత్సవం గ్రామం నిర్వహించారు. అనంతరం చావిడి ప్రాంతంలో అమ్మవారి నిలుపుదల చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ జాతర 24వ తేదీ జరుగనుంది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్వారీ అనుమతుల మీద గ్రామస్తుల ఆందోళన

ఉదయగిరి,అక్టోబర్ 22,ప్రభాతవార్త: దుత్తలూరు మండలం లక్ష్మీపురం గ్రామం లో గల 114/పి సర్వే నెంబర్లు సుమారు పది హెక్టార్ల భూమిని ప్రభుత్వం నుం డి క్వారీ కొరకు ఒక సంస్థ అనుమతులు పొందింది ఇందులో భాగంగా రెవెన్యూ అధికారులు ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించారు.ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన గ్రామస్తులు మెట్ట ప్రాంతమైన తమ పొలాలలో పొగాకు పచ్చిశెనగ లాంటి పంటల మాత్రమే పండుతాయని ఇక్కడ క్వారీ నిర్వహించడం వలన పలు రకాల సమస్యలు ఏర్పడి పంటను నష్టపోతామని తెలిపారు అలాగే పశువుల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న తమ జీవన విధానాన్ని పాడు చేయవద్దని వారు ఈ సందర్భంగా ఆర్డీవోకి తెలిపారు ప్రజాభిప్రాయానికి వచ్చిన రెవెన్యూ అధికారులు ప్రజల నిర్దేశించి మాట్లాడుతూ గ్రామస్తులు తెలిపిన అభిప్రాయాలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. దుత్త లూరు తాసిల్దారు నాగరాజు మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నందిగుంటలో గ్రామసభ

వింజమూరు,అక్టోబర్22ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వం రీసర్వే ప్రాజెక్టు పేరుతో చేపట్టిన గ్రామసభలో వచ్చిన భూ సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తుందని తహసిల్దార్ హమీద్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస మస్యలను పరిష్కరించేందుకు గ్రామసభలు ఎంతగానో ఉపయోగపడ తాయ న్నారు. గతంలో భూ సర్వే వలన రైతులు తమకు తక్కువ విస్తీర్ణం వచ్చిందని కొందరు , కొందరు రైతులు హద్దులు మారాయని తదితర సమస్యల పరిష్కా రానికి అనేక వినతులు వచ్చాయన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రీసర్వే ప్రాజెక్టును చేపట్టారన్నారన్నారు. గతంలో జరిగిన తప్పుల ను సరి దిద్ది వెబ్‌లాండ్‌లో నమోదు చేస్తారన్నారు. రీసర్వే నెంబరు, విస్తీర్ణం నమోదులో తప్పిదాలు జరగకుండా ఉండేందుకే గ్రామసభలునిర్వహిస్తున్నా రన్నారు. భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా శాశ్వత పరిష్కారమే ఈ పథకం లక్ష్యమన్నారు. నందిగుంట గ్రామంలో 237సర్వే నెంబర్లకు గాను 2254.69 ఎకరాలకు రీసర్వే జరిగిందని వాటిపై రైతులకు అభ్యంతరాలుంటే నిరభ్యం త రంగా ధరఖాస్తు చేసుకొని తప్పిదాలను సరిచేసుకోవచ్చన్నారు. రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ షేక్ హసీనాబేగం,ఆర్ఐ ఇమ్రాన్,విఆర్ఒ రవితేజ, మండల సర్వేయర్‌రవికుమార్,ఎండోమెంట్ ఇఒ అనూష, రీసర్వే ఎండోమెంట్ ఇన్‌చార్జ్ కృష్ణప్రసాద్,విలేజ్ సర్వేయర్ హరినాథ్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోర్టుకు భవనాల పరిశీలన చేసిన జిల్లా జడ్జి

కోవూరు అక్టోబర్ 22 ప్రభాతవార్త కోవూరులోని కోర్టులకు సంబందించి భవనాలను మంగళవారం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సి.యామిని పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా కోర్టులకు ఏఏ భవనాలు అనుకూలంగా ఉంటాయో పరిశీలన చేశారు.ఈకార్యక్రమంలో కోవూరు సీనియర్ సివిల్ జడ్జి పి.చైతన్య, అడిషనల్ జుడిషియల్ ఫస్టు క్లాస్ మెజిస్ట్రేట్ జె.కాత్యాయిని ,నెల్లూరు ఆర్‌డిఒ నాగసంతోష్ అనూషా ,రెవిన్యూ ఇనస్పక్టర్ రాకేష్ ఉన్నారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

విడవలూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : మం డలం పార్లపల్లి గ్రామంలో వెలసి యున్న శ్రీ ప్రస న్న ఆంజనేయ స్వామికి మంగళవారం విశేష పూజ లు నిర్వహిం చారు. ఉదయం స్వామివారికి అభిషే కా లు, అర్చనలు, ఆకుపూజ, వడమాల పూజ లు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శిం చుకుని తీర్థ ప్రసా దాలు స్వీకరించారు. వా విళ్ళ గ్రామంలో వెలసిన పోలేరమ్మ తల్లికి కూడా ప్రత్యే క పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పొం గళ్ళు పొం గించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమాలకు ఉభ యకర్తలుగా గ్రామస్తులు వ్యవహరించారు.

పీఎం కిసాన్ లబ్ధిదారులకు అవగాహన



వరికుంటపాడు,అక్టోబర్ 22,ప్రభాతవార్త : పీఎం కిసాన్ లబ్ధిదారులకు నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మండల వ్యవసాయాధికారి వి.రవికుమార్ అన్నారు.మంగళవారం మండలంలోని నల్లబోతులవారి పల్లి గ్రామంలో పీఎం కిసాన్ సమస్యలను రైతుల నుండి అడిగి తెలుసుకొని అవగాహన కల్పించారు.అనంతరం తూర్పు బోయమడుగుల,కాంచెరువు గ్రామల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.పంటలలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.పలు పంటలను పరిశీలించి,రైతులకు సలహాలు అందించారు.ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రవికుమార్ మాట్లాడుతూ పీఎం కిసాన్ లబ్ధిదారులు నిర్ణిత సమయంలోగా ఈ-కేవైసి చేసుకోని కారణంగా ,లబ్ధిదారుల యొక్క ఆధార్ నెంబర్ పొలం ఖాతానెంబర్ కు మ్యాపింగ్ లేనందున పీఎం కిసాన్ నగదును పొందలేకపోతున్నారనీ ఆ సమస్యలను గుర్తించి అటువంటి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.మండలంలో పీఎం కిసాన్ కు సంబందించి ఏమైనా సమస్యలు ఉంటే మండల వ్యవసాయాధికారి కార్యాలయాన్ని,లేక రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమములో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆదిత్య,పవన్ ,రైతులు పాల్గొన్నారు.

దీపావళి పర్వదినంలో పలు జాగ్రత్తలు పాటించాలి

కోవూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త : కోవూరు సర్కిల్ పరిధిలోని కోవూరు , ఇందుకూరుపేట మండలాల్లో ఈ నెలలో నిర్వహించే దీపావళి పర్వదినం సందర్భం గా ప్రతి ఒక్కరూ పలు జాగ్రత్తలు తీసు కోవాలని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి తెలి పారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈ దీపావళి పండుగ అనేది పిల్లలకు అత్యంత ఇష్టమైనదని, వారు క్రాకర్స్ కాల్చే సమయంలో తల్లిదండ్రులు పిల్లల వెంటే ఉండాలన్నారు. ముఖ్యంగా క్రాకర్స్ కాల్చే సమ యంలో నీళ్ల నింపిన బకెట్‌లు, ఇసుక బకెట్‌లు తప్పక ఏర్పాటు చేసుకోవా లన్నారు. చిన్నారుల పట్ల తల్లిదండ్రులు ఈ సమయంలో తగు జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. అదేవిధంగా క్రాకర్స్ కాల్చే సమయంలో రహదారికి ఇరువైపులా ప్రయాణించే వారి పట్ల కూడా గుర్తింపుకుని కాల్చుకోవాలన్నారు. ముఖ్యంగా ఈ దీపావళి టపాసులను ప్రభుత్వం నుంచి లైసెన్సు పొందిన వ్యాపారస్తుల వద్ద నుంచి మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ఆ విధంగా కాకుండా తక్కువగా వస్తున్నాయని లోకల్‌గా తయారు చేసే వారి దగ్గర కొంటే ప్రమాదం సంభవించే అవకాశం ఉంటుందన్నారు.

– లైసెన్సులు తప్పనిసరి దీపావళి సందర్భంగా టపాసులు విక్రయించే వ్యాపా రస్తులు తప్పనిసరిగా సంబంధిత శాఖల అధికారుల నుంచి పూర్తిస్థాయిలో లైసె న్సులు పొందిన తర్వాతే వ్యాపారాలు చేసుకోవాలన్నారు. ఆ విధంగా కాకుండా నిబంధనలకు విరుద్ధంగా లైసెన్సులు లేకుండా వ్యాపారాలు చేస్తే అటువంటి వా రిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. వ్యాపారస్తులు ప్రభుత్వం సూచించిన నిబంధనలు విరుద్ధంగా ప్రవర్తిస్తే అటువంటి వారి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు టపాసులు విక్రయించేందుకు అను వైన స్థలాన్ని స్థానిక ఆర్‌అండ్‌బీ కార్యాలయం ఎదురుగా పరిశీలించారు.

రీ సర్వే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త : కోవూరు మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించే రీ సర్వే గ్రా మ సభలను ఆయా పంచాయతీల్లోని రైతులు పూర్తి స్థా యిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నిర్మలా నందబాబా అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాల యంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలోని 8 పంచాయతీల్లో ఈ రీ సర్వేకు సంబం ధించి గ్రామసభలను నిర్వహిస్తున్నామన్నారు. రీ సర్వేకు సంబంధించి రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నా సందేహాలు ఉన్నా ఈ గ్రామ సభకు హాజరై వాటిని పూర్తిస్థాయిలో నివృత్తి చేసుకోవాలన్నారు. 23వ తేదిన పాటూరు గ్రామ పంచా యతీలోనూ , 29వ తేది పడుగుపాడు పంచాయతీలోనూ, నవంబర్ 4వ తేది ఇనమడుగు పంచాయతీలోనూ నవంబర్ 6 లేగుంటపాడు పంచాయతీ , నవం బర్ 8న మోడేగుంట పంచాయతీ,నవంబర్ 12న పోతిరెడ్డిపాలెం పంచాయతీల్లో ఈ రీ సర్వే గ్రామ సభలు జరుగుతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

వెయిట్ లిఫ్టింగ్ అండర్-19 బాలికల జట్టు ఎంపిక

కోవూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త : నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 బాలికలకు సంబంధించి వెయిట్ లిఫ్టింగ్ జిల్లా జట్టు ఎంపిక నిర్వహించారు. ఇందులో ప్రతి భ కనబరిచిన 10 మంది విద్యార్థులను అండర్-19 జిల్లా వెయిట్ లిఫ్టింగ్ జట్టు కు ఎంపిక చేశారు. ఈ ఎంపికలో ఫిజికల్ డైరెక్టర్లు ఎండీ సిరాజ్ అహ్మద్, ఎం. దేవిక, బి. నరసింహారావు, విజయమ్మ, డి. ప్రవీణ్‌కుమారి, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ తులసిలు పాల్గొన్నారు.

జిల్లా జట్టు వీరే.. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 2వ తేది నుంచి 4 వరకు తెనాలిలో జరిగే రాష్ట్రస్థాయి అండర్-19 వెయిట్ లిఫ్టింగ్ పోటీ ల్లో పాల్గొనే నెల్లూరు జిల్లా జట్టును మంగళవారం ఎంపిక చేశారు. వీరిలో కోవూ రులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు కె. దీపిక, ఎం. మైథిలి, డి. నవ్య, కె. అభినయ, కె. గీతాంజలి, ఎస్‌కే సల్మా, ఎస్‌కే మాలిన్‌బడి, సోనీ, ఏ.శాంతి(ఇందుకూరుపేట), అమూల్య (జెడ్పీహెచ్ఎస్ కుక్కుపాడు)లను ఎంపిక చేశారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు,అక్టోబర్22 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.